క్లుప్తంగా

సామూహిక అక్షరాభ్యాసాలు



పిల్లలతో అక్షరాభ్యాసం చేయిస్తున్న దృశ్యం

బుచ్చెయ్యపేట: మల్లాంలోని విశ్వజ్ఞానుల ధ్యాన మందిరంలో సామూహిక అక్షరాభ్యాసాలు కార్యక్రమం నిర్వహించారు. సింహాచలం దేవస్థానం పండితుల సమక్షంలో గురువారం ఇక్కడ హోమాలు, ప్రత్యేక పూజలు చేశారు. పలువురు తల్లిదండ్రుల సమక్షంలో పిల్లలతో అక్షరాభ్యాసం చేయించారు. పెద మల్లాం, చిన మల్లాం, ఎంబీపాలెం, ఆర్.భీమవరం, గంగాదేవిపేట, శివరాంపురం, అప్పంపాలెం తదితర గ్రామాలకు చెందిన 30 మంది తల్లిదండ్రులు తమ పిల్లలతో పాల్గొన్నారు.

స్కిల్ హబ్ శిక్షణకు దరఖాస్తులు

చోడవరం రూరల్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న స్కిల్ హబ్‌లో శిక్షణకు ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పి.కిరణ్‌కుమార్, కో ఆర్డినేటర్ వి.అప్పలనాయుడు గురువారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. టైలరింగ్, కంప్యూటర్ శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లను ప్రదానం చేస్తామన్నారు. వీటితో ఉద్యోగావకాశాలు పొందవచ్చన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ ఆధార్ ధ్రువపత్రాలతో కళాశాలలోని హబ్ ఇన్‌స్ట్రక్టర్ శ్రీనివాసరావును సంప్రదించాలన్నారు. ఇతర వివరాల కోసం 9494791935 సంప్రదించాలని సూచించారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారు తదితరులు

మాడుగుల: భారత నిర్మాణ సేన సేవా ట్రస్టు ఆధ్వర్యంలో స్థానిక దేవీ ఆడిటోరియంలో గురువారం నిర్వహించిన ఉచిత రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు 105 మంది యువకులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. విశాఖకు చెందిన ఛత్రపతి శివాజీ బ్లడ్ బ్యాంకు వారు రక్తాన్ని సేకరించారు. ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, మాజీ ఉపకులపతి ముర్రు ముత్యాలనాయుడు, వైఎస్సార్ సీపీ, జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు సత్కారం



పారిశుధ్య కార్మికులను సత్కరించిన జెడ్పీటీసీ అప్పలనర్స, సర్పంచ్ రాణి

నాతవరం: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా స్థానిక గ్రామ సచివాలయం వద్ద పారిశుధ్య కార్మికులను జెడ్పీటీసీ కాపారపు అప్పలనర్స ఘనంగా సత్కరించారు. నిత్యం పారిశుధ్య పనులు చేసే కార్మికుల సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. సర్పంచ్ గోలగాని రాణి, ఉప సర్పంచ్ కరక అప్పలరాజు ఆధ్వర్యంలో ముందుగా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీటీసీ-2 చెక్కా ప్రభావతి, పంచాయతీ కార్యదర్శి కె.శ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ మండల శాఖ అధ్యక్షుడు చెక్కా జోగిరాజు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సెట్టి లచ్చబాబు పాల్గొన్నారు.

10 మద్యం సీసాలు పట్టివేత

నాతవరం: వై.బి.పట్నంలో బెల్టుషాపులో మద్యం విక్రయిస్తుండగా వ్యక్తిని పట్టుకున్నామని గొలుగొండ ఎస్‌ఈబీ ఎస్‌ఐ షేక్ రహీమ్ గురువారం తెలిపారు. నిందితుడు నుంచి 10 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. అతనిని అదుపులోకి తీసుకున్నామన్నారు. గ్రామంలో పలు చోట్ల దాడులు చేశామన్నారు.

మువ్వన్నెల రెపరెపలు

* ఊరూ వాడా ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవం



నర్సీపట్నం: జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఆర్డీవో జయరాం

నర్సీపట్నం: విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి పఠాన్ షియాజ్ ఖాన్

నర్సీపట్నం: జాతీయజెండాకు వందనం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సుబ్బలక్ష్మి

నర్సీపట్నం: విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న శ్రీవిద్య కరస్పాండెంట్ సత్యవేణి



నర్సీపట్నం: విద్యార్థులను అభినందిస్తున్న డాక్టర్ సత్యనారాయణ



రోలుగుంట: కేజీబీవీలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్ తులసి

రోలుగుంట: ఎమ్మార్వో కార్యాలయం వద్ద మాట్లాడుతున్న తహసీల్దార్ వరహాలు

రోలుగుంట: మువ్వన్నెల జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు

నర్సీపట్నం: రోటరీక్లబ్ ఆధ్వర్యంలో రక్తదానం



నర్సీపట్నం: విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈవో తలుపులు



బుచ్చెయ్యపేట: వడ్డాది పంచాయతీ వద్ద జెండా వందనంలో పాల్గొన్న నాయకులు

బుచ్చెయ్యపేట: లోపూడి సచివాలయం వద్ద జెండా వందనంలో పాల్గొన్న నాయకులు

బుచ్చెయ్యపేట: విజయరామరాజుపేటలో జెండా వందనంలో పాల్గొన్న నాయకులు

చోడవరం: వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న మాజీ విప్ కరణం ధర్మశ్రీ



చీడికాడ: ఎంపీడీవో కార్యాలయం వద్ద జెండా ఎగుర వేస్తున్న ఎంపీపీ కురచా జయమ్మ



మాడుగుల రూరల్: కె.జె.పురంలో విద్యార్థులకు నగదు అందజేస్తున్న అమ్మతల్లినాయుడు మాస్టారు

దేవరాపల్లిలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ బుల్లిలక్ష్మి, జెడ్పీటీసీ కర్రి సత్యం

కె.కోటపాడు: జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో సీఐ స్వామినాయుడు, ఎస్ఐ లక్ష్మీనారాయణ



దేవరాపల్లిబోయిలకింతాడలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ మండలాధ్యక్షుడు బాబూరావు



చీడికాడ: విద్యార్థికి నగదుతోపాటు జ్ఞాపిక అందిస్తున్న సీడీసీ చైర్మన్ సుంకర శ్రీను



మాడుగుల ఎంపీడీవో కార్యాలయంలో జెండా ఆవిష్కరణలో ఎంపీపీ రాజారామ్, తదితరులు



కె.కోటపాడు: పాచిలవానిపాలెంలో జెండా ఆవిష్కరణలో వైస్ ఎంపీపీ సూర్యనారాయణ



నాతవరం: 100 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ చేస్తున్న ఎంఈవో -2 వరహాలబాబు



దేవరాపల్లి:బేతపూడి కేజీబీవీలో విద్యార్థినుల ప్రదర్శన



మాకవరపాలెం: మండల పరిషత్‌వద్ద సెల్యూట్ చేస్తున్న ఎంపీడీవో, అధికారులు



మాకవరపాలెం: దేశ నాయకుల వేషధారణల్లో ఇమ్మాన్యుయేలు, విద్యార్థులు

నర్సీపట్నం: పట్టణంలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. వాడవాడలా 78వ స్వాతంత్య్ర దినోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉత్తమ సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందజేశారు. గురువారం స్థానిక కోర్టు సముదాయంలో సీనియర్ సివిల్ జడ్జి పఠాన్ షియాజ్ ఖాన్, జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో డీఎఫ్‌వో జగన్నాథ్‌సింగ్, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో హెచ్.వి.జయరాం, మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సుర్ల రాజేశ్వరి, రవీంద్రభారతి స్కూల్‌లో చిన్నపిల్లల వైద్యనిపుణుడు కిల్లాడ సత్యనారాయణ జాతీయ జెండాను ఎగురవేశారు. మున్సిపల్ స్టేడియంలో వాకర్స్ క్లబ్ సభ్యులు స్వాతంత్య్ర వేడుకలను నిర్వహించారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం నిర్వహించారు. పట్టణానికి చెందిన వ్యాపారి వెలగా నారాయణరావు రక్తదానం చేశారు. శ్రీవిద్య కళాశాలలో కరస్పాండెంట్ సత్యవేణి, డైరెక్టర్ దొరబాబు జాతీయ జెండాను ఎగురవేసి, విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

త్యాగమూర్తుల త్యాగఫలమే స్వాతంత్య్రం : ధర్మశ్రీ

చోడవరం: ఎందరో త్యాగమూర్తుల ఫలమే స్వాతంత్య్రమని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. చోడవరంలో వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయం, చోడవరం పంచాయతీ, ప్రభుత్వ ఆస్పత్రి, హార్డింజ్ గెస్ట్ హౌస్, హైస్కూళ్ల ఆవరణంలో జరిగిన కార్యక్రమాల్లో అధికారులు మహాత్మాగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డీసీఎంఎస్ చైర్మన్ పల్లా నర్సింగరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, ఎంపీపీ గాడి కాసు అప్పారావు, వైస్ ఎంపీపీ బైన ఈశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల ప్రతినిధి దొడ్డి వెంకట్రావు పాల్గొన్నారు. చోడవరం కోర్టుల సముదాయంలో సీనియర్ సివిల్ జడ్జి అరుణశ్రీ జెండా ఎగురవేయగా, బార్ ప్రతినిధులు పాల్గొన్నారు. పోలీసు స్టేషన్‌లో సీఐ బి. శ్రీనివాసరావు జెండా ఎగురవేయగా, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు. గోవాడ సుగర్ ఫ్యాక్టరీలో సెక్యూరిటీ సిబ్బంది మార్చ్‌ఫాస్ట్ మధ్య జాతీయ జెండాను ఫ్యాక్టరీ ఎండీ సన్యాసినాయుడు ఎగురవేశారు.

మాకవరపాలెం: తామరం ఇమ్మానుయేలు ఎడ్యుకేషన్ క్యాంపస్‌లో గెయిల్ ఇండియా జనరల్ మేనేజర్ సంజీవరావు, అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ మోహన్‌రావు జెండాను ఎగురవేశారు. తామరం, మాకవరపాలెంలో సర్పంచ్‌లు అల్లంపల్లి శిరీష, గొంతిన చెల్లారత్నం, వైస్ ఎంపీపీ లక్ష్మి పారిశుధ్య కార్మికులను, మాజీ సైనికోద్యోగులను సత్కరించారు.

రోలుగుంట: స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద వైఎస్సార్‌సీపీ ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, పీహెచ్‌సీ వద్ద వైద్యురాలు కె.ధనలక్ష్మి, పోలీస్ స్టేషన్ వద్ద, ఆటో యూనియన్ కార్యాలయం వద్ద ఎస్సై ఎల్ సురేష్, తన కార్యాలయం వద్ద తహసీల్దార్ కైసర్ల వరహాలు మువ్వన్నెల జెండా ఎగురవేశారు. కేజీబీవీలో వివిధ పోటీల్లో విజేతలకు ప్రిన్సిపాల్ తులసి బహుమతులు ప్రదానం చేశారు.

బుచ్చెయ్యపేట: తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో వెంకటాచార్య, ఎస్ఐ డి. ఈశ్వరరావు తమ కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించారు. క్రీడా పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

మాడుగుల/రూరల్: తహసీల్దారు కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి జెండా ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, తహసీల్దార్ పీవీరత్నం, పుప్పాల రమేష్ పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్, ఎంపీడీవో కాశీప్రసాద్‌ల ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు.

నాతవరం: ఎంఈవో -2 కామిరెడ్డి వరహాలబాబు సొంత నిధులతో తయారు చేయించిన వందడుగుల జాతీయ జెండాతో విద్యార్థులు, అధికారులు నాతవరం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు.

దేవరాపల్లి: ఎంపీడీవో కార్యాలయంతోపాటు ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో ఎంపీపీ బుల్లిలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెడ్పీటీసీ కర్రి సత్యం, ఎంపీడీవో ఎస్. అప్పలరాజు, వైద్యాధికారి ఇ. పూజ్య మేఘన గౌర వందనం సమర్పించారు. బేతపూడి కేజీబీవీలో విద్యార్థినులు, ఉపాధ్యాయినుల నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

గొలుగొండ: తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ భరత్, గొలుగొండ ఎస్ఐ బి. కృష్ణారావు, కృష్ణదేవిపేట రేంజ్ పరిధిలో రేంజర్ వెంకటరమణ, ఎస్ఈబీ కార్యాలయంలో ఎస్ఐ రహీమ్ జాతీయ జెండా ఎగరవేసారు.

కె.కోటపాడు: స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద సీఐ సిహెచ్.స్వామినాయుడు, ఎస్ఐ లక్ష్మీనారాయణ, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, పాచిలవానిపాలెంలో వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ జెండా ఆవిష్కరించారు. తమ కార్యాలయాల వద్ద సబ్ రిజిస్ట్రార్ బి.వెంకటేశ్వరరావు, ఏఈ చంద్రశేఖర్ జెండాలు ఎగురవేశారు.

చీడికాడ: ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ కురచా జయమ్మ, వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ మండలాధ్యక్షుడు జి. రాజుబాబు జెండా ఆవిష్కరించారు. ఖండివరం పాఠశాలలో పదిలో మండల టాపర్‌గా నిలిచిన భాను సంపత్‌కు దబాయి నర్సింగరావు(పారుపూడి) రూ.5 వేలు, సీడీసీ చైర్మన్ సుంకర శ్రీనువాసరావు జ్ఞాపిక అందించారు.



నాతవరం: ఎంపీడీవో కార్యాలయం వద్ద జెండా ఎగుర వేస్తున్న ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి



గొలుగొండ: తహసీల్దార్ కార్యాలయంలో..



నాతవరం: జెండా ఎగుర వేస్తున్న తహసీల్దార్ శ్రీనివాసనాయుడు



మాకవరపాలెం: తామరంలో మాజీ సైనికుడిని సత్కరిస్తున్న వైస్ ఎంపీపీ, సర్పంచ్

మాడుగుల: మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

కె.కోటపాడు జెండా ఆవిష్కరణలో సబ్ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు

మాడుగుల: జేడీపేటలో జాతీయ జెండా ఆవిష్కరణలో సర్పంచ్ కృష్ణమూర్తి, ఎంపీపీ రాజారామ్ తదితరులు



నాతవరం: జెండా ఎగుర వేస్తున్న ఎస్ఐ రామారావు



మాడుగుల: కింతలిలో జాతీయ జెండా ఆవిష్కరణలో సర్పంచ్ రాంబాయి తదితరులు

మాడుగుల రూరల్: కె.జె.పురంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సర్పంచ్

మాడుగుల రూరల్: ఎం. కోడూరులో పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న సర్పంచ్

మాడుగుల రూరల్: వంటర్లపాలెంలో జాతీయ పతాక ఆవిష్కరణ చేస్తున్న సర్పంచ్ కర్రి గణేష్



గొలుగొండ పోలీస్ స్టేషన్‌లో జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఉత్తమ సేవలకు పురస్కారాలు



విశాఖ కలెక్టర్ నుంచి అవార్డు అందుకుంటున్న గ్రంథాలయాధికారి పద్మావతి



హోంమంత్రి అనిత నుంచి అవార్డు స్వీకరిస్తున్న చోడవరం మలేరియా సబ్ యూనిట్ అధికారి రమణ, మాడుగుల సీడీపీవో శ్రీదేవి, నర్సీపట్నం ఎస్సై సుధాకర్, ఏడీఏ రాంబాబు, ఎంపీహెచ్ఈవో కృష్ణ



అవార్డు అందుకుంటున్న విద్యుత్ శాఖ ఏఈ బాలకృష్ణ

మాడుగుల/రూరల్/నర్సీపట్నం/మాకవరపాలెం/కె.కోటపాడు/రోలుగుంట: వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉత్తమ సేవా పురస్కారాలు లభించాయి. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా అనకాపల్లి ఎన్టీఆర్ ప్రాంగణంలో హోం మంత్రి వంగలపూడి అనిత, అనకాపల్లి ఎంపీ సి.ఎం. రమేష్‌ల నుంచి ప్రశంసాపత్రంతోపాటు జ్ఞాపిక అందుకున్నారు. విశాఖ జిల్లాలో కూడా పలువురు ఉద్యోగులు పురస్కారాలు అందుకున్నారు. వీరిని ఆయా శాఖల ఉద్యోగులు, సిబ్బంది అభినందించారు.

మెరిట్ విద్యార్థులకు ప్రోత్సాహకాలు



సీతయ్యపేటలో విద్యార్థులకు నగదు అందిస్తున్న జెడ్పీటీసీ రాంబాబు



వడ్డాదిలో ప్రోత్సాహకాలు అందిస్తున్న పూర్వ విద్యార్థులు

బుచ్చెయ్యపేట/నాతవరం/రోలుగుంట: మెరిట్ విద్యార్థులకు సీతయ్యపేట జెడ్పీ హైస్కూల్‌లో బుచ్చెయ్యపేట జెడ్పీటీసీ దొండా రాంబాబు, వడ్డాది అప్పనదొర జెడ్పీ హైస్కూల్‌కు చెందిన 1991-92 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు పురస్కారాలు అందించారు. నాతవరం హైస్కూల్‌లో దివంగత నేత అంకంరెడ్డి నూకరాజు భార్య పార్వతమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత పైల పోతురాజు, రోలుగుంట మండలం బుచ్చింపేట జెడ్పీ పాఠశాలలో సర్పంచ్ ఉలబాల చంద్ర, రాములు ఎంఈవో పి.జగ్గారావు, నవతరం యూత్ లీడర్ లక్ష్మీనారాయణ అందజేశారు.



బుచ్చింపేటలో విద్యార్థిని లీలావతికి ప్రోత్సాహకం అందిస్తున్న సర్పంచ్ చంద్ర, ఎంపీటీసీ సత్యవతి



నాతవరం: విద్యార్థులకు నగదు, షీల్డు ఇస్తున్న పోతురాజు, వెంకటరమణ

చోడవరం డిగ్రీ కళాశాల మరింత అభివృద్ధి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు

చోడవరం రూరల్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మరింతగా అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు అన్నారు. స్వాతంత్య్ర వేడుకలను ప్రిన్సిపాల్ పి.కిరణ్ కుమార్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ అదనంగా 24 గదులతో మరొక భవన సముదాయాన్ని డిగ్రీ కళాశాలకు సమకూర్చాల్సి ఉందన్నారు. కళాశాల నాక్ బీ ప్లస్ గ్రేడ్‌ను సాధించిందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఎన్ఎస్ఎస్ నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. ఉపన్యాసకులు పీవోలు రత్నభారతి, బి.పిచ్చమ్మ, దాసరి మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు. గవరవరం ఉన్నత పాఠశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. హెచ్ఎం. జి.జె.సుందర్‌సింగ్‌ను సత్కరించారు.